క్లుప్తంగా

అగ్నిప్రమాద బాధితులకు సహాయం



బాధితులకు దుస్తులు, నిత్యావసర సరుకులు అందజేస్తున్న నాయకులు

బొండపల్లి: గొల్లుపాలెం గ్రామంలో సంభవించిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన అయిదు కుటుంబాలకు ఆ గ్రామ వైఎస్సార్ సీపీ నాయకుడు తొత్తడి సత్తిబాబు శనివారం తనవంతు సహాయం చేశారు. ఒక్కో కుటుంబానికి 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు, దుస్తులు, వంటపాత్రలు అందజేశారు. మాజీ ఎంపీటీసీ లచ్చిరెడ్డి సూరిబాబు, నాయకులు టి.చంద్రినాయుడు, గొల్లు కన్నం నాయుడు తదితరు లు పాల్గొన్నారు.

రైతుల త్యాగం వెలకట్టలేనిది



రైతులతో మాట్లాడుతున్న బొబ్బిలి ఆర్డీఓ సాయిశ్రీ

దత్తిరాజేరు: మెంటాడ మండలం చినమేడపల్లి–దత్తిరాజేరు మండలం మర్రివలస మధ్య నిర్మిస్తున్న సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ (సీటియూ) నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. దీనికి జాతీయరహదారి నుంచి 120 అడుగుల వెడల్పుతో రోడ్డు నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతుల త్యాగం వెలకట్టలేనిదని బొబ్బిలి ఆర్డీఓ సాయిశ్రీ అన్నారు. ఎస్.భూర్జవలస పంచాయతీ కార్యాలయంలో తహసీల్దార్ రమేష్‌తో కలిసి రైతులతో శనివారం సమావేశమయ్యారు. ఇక్కడ భూమి ధర ఎకరా రూ.15 లక్షలు ఉండగా, రైతుల విజ్ఞప్తి మేరకు ఎకరాకు రూ.28 లక్షల చొప్పున రైతుల ఖాతాలకు జమచేస్తామన్నారు. సోమవారం నుంచి రోడ్డుకు అవసరమైన 2.60 ఎకరాల సేకరణలకు వీఆర్వోలు, సర్వేయర్లు కొలతలు వేస్తారి తహసీల్దార్ తెలిపారు.


ఆర్థిక సాయం



బాధితురాలికి చెక్కు అందజేస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు

చీపురుపల్లిరూరల్(గరివిడి): గుర్ల మండలంలోని జమ్ము గ్రామానికి చెందిన పంచాది సత్యవతికి వైద్య ఖర్చుల నిమిత్తం జిల్లా పరిషత్ నిధుల నుంచి జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు రూ.30 వేలు సహాయం చేశారు. గరివిడి మండలంలోని గెడ్డపువలస గ్రామంలో జెడ్పీ చైర్మన్‌ను గుర్ల మండల నాయకులతో కలిసి బాధితురాలు సత్యవతి శనివారం కలిశారు. సత్యవతి అనారోగ్య సమస్యను నాయకులు చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లడంతో ఆయన స్పందించి జిల్లా పరిషత్ నిధుల నుంచి ఆర్థిక సహాయం చేశారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు కె.వి.సూర్యనారాయణరాజు, జెడ్పీటీసీ సీర అప్పలనాయుడు, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు పొట్నూరి సన్యాసినాయుడు, వైస్ ఎంపీపీ తోట తిరుపతిరావు,జమ్ము సర్పంచ్ గొర్లె నరసింహమూర్తి, ఎంపీడీఓ కల్యాణి పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధే ధ్యేయం



సిబ్బందితో సమీక్ష నిర్వహిస్తున్న డీఆర్డీఏ పీడీ కల్యాణచక్రవర్తి

శృంగవరపుకోట: డ్వాక్రా సంఘాల్లోని సభ్యుల ఆర్థికాభివృద్ధే ధ్యేయంగా వైఎస్సార్ క్రాంతిపదం ద్వారా ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందని, వాటిని మహిళలు సద్వినియోగించుకునేలా చూడాలని డీఆర్‌డీఏ పీడీ కల్యాణ చక్రవర్తి వైఎస్సార్ క్రాంతిపదం సిబ్బందికి సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జామి, ఎస్.కోట, గంట్యాడ మండలాల వైఎస్సార్ క్రాంతిపదం సిబ్బందితో శనివారం ఆయన సమీక్ష నిర్వహించారు. సంఘాల ప్రగతి, రుణాల చెల్లిం పులు, స్వయం ఉపాధి యూనిట్ల నిర్వహణ తదితర అంశాలపై సమీక్షించారు. డీఆర్‌డీఏ అదనపు సంచాలకురాలు సావి త్రి, ఎస్.కోట ఏరియా కో–ఆర్డినేటర్ ఆదయ్య, డీపీఎం జయశ్రీ, బంగారమ్మ, స్త్రీనిధి ఏజీఎం ఉమామహేశ్వరరావు, సీసీలు, వీఏలు పాల్గొన్నారు.

బడ్జెట్ ఆమోదం

వేపాడ: మండల పరిషత్ 2023–24 ఆర్థిక సంవత్సర సవరణ బడ్జెట్, 2024–25 అంచనా బడ్జెట్‌ను సభ్యులు ఆమోదించారు. ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు అధ్యక్షతన శనివారం బడ్జెట్ సమావేశం నిర్వహించారు. ఎంపీడీఓ కూర్మనాథ్‌పట్నాయక్ బడ్జెట్ అంశాలను సభ్యులకు చదివి వివరించారు. ఉపాధి, విద్యాశాఖ, సామాజిక పింఛన్లు, మండల పరిషత్ సిబ్బంది జీతాలు, జనరల్ బడ్జెట్‌నిధులు, 15వ ఆర్థిక సంఘంనిధులు కలిపి అంచనా బడ్జెట్ ప్రతిపాదనలు చేసినట్లు ఎంపీపీ సత్యవంతుడు తెలిపారు.డీసీసీబీ చైర్మన్ చిన రామునాయుడు, జెడ్పీటీసీ ఎస్.అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల ఆపద్బాంధవి

- రెండున్నర దశాబ్దాలుగా దివ్యాంగులకు సేవలందిస్తున్న గురుదేవ ట్రస్టు
- ఆరు రాష్ట్రాలకు విస్తరించిన సేవలు
- 2.18 లక్షల మందికి కృత్రిమ అవయవాల పంపిణీ
- నేడు ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం నేపథ్యంలో ప్రత్యేక కథనం



కృత్రిమ అవయవాల గురించి వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర రీజినల్ కో- ఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి, విశాఖ ఎంపీ సత్యనారాయణ, ఎస్.కోట ఎమ్మెల్యే శ్రీనివాసరావుకు వివరిస్తున్న జగదీష్‌కుమార్(ఫైల్)

కొత్తవలస: మండలంలోని మంగళపాలెం వద్ద ఉన్న గురుదేవ చారిటబుల్ ట్రస్టు దివ్యాంగుల పాలిట ఆపద్బాంధవిలా నిలుస్తోంది. మానవ సేవే మాధవసేవగా భావించి...దివ్యాంగులు, ప్రమాద బాధితులకు సేవలందించాలనే ఉద్దేశంతో మంగళపాలెం గ్రామానికి చెందిన రాపర్తి జగదీష్‌కుమార్ 1998లో గురుదేవ చారి టబుల్ ట్రస్టును నెలకొల్పారు. దివ్యాంగులు, ప్రమాద బాధితులకు కృత్రిమ అవయవాలు, పరికరాలు అందించడమే ఈ ట్రస్టు ప్రధాన లక్ష్యం. ట్రస్టు ఏర్పాటైన నాటి నుంచి నేటి వరకు ఆంధ్రప్రదేశ్‌తో పాటు, ఛత్తీస్‌ఘడ్, తమిళనాడు, ఒడిశా, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన 2 లక్షల 18వేల మందికి సుమారు వంద కోట్ల రూపాయల విలువైన కృత్రిమ అవయవాలను అందజేశారు. స్థానికంగా కృత్రిమ అవయవాల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఇక్కడ తయారు కృత్రి మ కాళ్లు, చేతులు, చంక కర్రలు, వాకర్స్, పోలియోకాలిపర్స్‌లు తయారు చేయడంతో పాటు వీల్‌చైర్స్, ట్రైసైకిల్స్,బ్లైండ్ స్టిక్స్, చెవిటి మిషన్‌లు, తదితర పరి కరాలు కొనుగోలు చేసి దివ్యాంగులకు అందిస్తున్నారు.

ట్రస్టు ఏర్పాటు ఆలోచన పుట్టింది ఇలా..

గురుదేవ ట్రస్టు చైర్మన్ జగదీష్‌కుమార్‌ది సంపన్న కుటుంబం. సుమారు వంద ఎకరాల భూస్వామి. ఈయన ఖరగ్‌పూర్ ఐఐటీలో చదువుకున్నారు. విలాసమై న జీవితాన్ని గడిపే అవకాశం ఉన్నప్పటికీ తన స్నేహితుడి మరణానికి దారితీసిన ఘటన ఆయన ఆలోచనలతో పాటు ఆయన మార్గాన్ని మార్చేసింది. తనతో ఇంజినీరింగ్ చదువుకున్న స్నేహితుడు రాజశేఖర్ ఓ ప్రమాదంలో కాళ్లు పోగొట్టుకున్నాడు. కృత్రిమ కాలు కోసం రైల్లో జైపూర్ వెళ్తున్న క్రమంలో జరిగిన ప్రమాదం లో రాజశేఖర్ ప్రాణాలు కోల్పోయాడు. కృత్రిమ అవయవాల కోసం ఈప్రాంత ప్రజలు ఎంతో దూరంలో ఉన్న జైపూర్ వెళ్లాలా..! మన ప్రాంతంలోనే వీటిని ఎందుకు తయారు చేయకూడదన్న ఆలోచన చేశాడు. తన నిర్ణయాన్ని కుటుంబ సభ్యులకు చెప్పడంతో వారు కూడా ఆయన్ని ప్రోత్సహించారు. ట్రస్టును ఏర్పాటు చేసి కృత్రిమ అవయవాల తయారీలో ప్రావీణ్యం కలిగిన నలినేష్‌బాబు సహకారంతో ఇక్కడే కృత్రిమ కాళ్లు, చేతులు తదితర పరికరాలు తయారు చేసి దివ్యాంగులకు అందిస్తున్నారు. ట్రస్టు సేవల కోసం జగదీష్‌కుమార్ విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి జిల్లాల్లో తన కున్న సుమారు 50 ఎకరాలు భూములను అమ్మేశారు. ఎంతోమంది దాతలు కూడా ట్రస్టుకు విరాళాలు అందిస్తున్నారు. ఆయన సేవలకు ఎన్నో అవార్డులు దక్కాయి. సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్, కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ప్రముఖులు ట్రస్టును సందర్శించి జగదీష్‌కుమార్‌ను అభినందించారు.

అమ్మ ఎంతగానో ప్రోత్సహించారు



ట్రస్టు ఏర్పాటు విషయంలో మాఅమ్మ సుబ్బలక్ష్మి నన్ను ఎంతగానో ప్రోత్సహించారు. ఎవరి కోసమో ఆస్తులను తగలేస్తున్నాడని బంధువులు విమర్శించినా మా అమ్మ అవేమీ పట్టించుకోలేదు. నాకు అండగా నిలిచింది. వారంతట వారు నడవలేక వేరొకరి సాయంతో ట్రస్టుకు వచ్చి కృత్రిమ కాళ్లు అమర్చిన తర్వాత వారంతట వారే ఏ సహాయం లేకుండా నడిచి వెళుతున్న దివ్యాంగులను చూసినప్పుడు అమ్మ కళ్లలో సంతోషం కనిపించింది. ఇది చూసి ఈజన్మకు ఇంత కన్నా ఏమి కావాలిరా..అని అమ్మ అన్న మాటలు నాకు కొండంత బలాన్ని ఇచ్చాయి.

– రాపర్తి జగదీష్‌కుమార్, గురుదేవ చారిటబుల్ ట్రస్టు చైర్మన్

అవినీతి రహిత పాలన



సచివాలయ భవనం ప్రారంభోత్సవంలో జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు, ప్రజాప్రతినిధులు, నాయకులు

- ప్రభుత్వ భవనాల ప్రారంభోత్సవంలో జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు

చీపురుపల్లిరూరల్(గరివిడి): ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి సమప్రాధాన్యత ఇస్తున్నారని, అవినీతిరహిత పాలన సాగిస్తున్నారని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. గరివిడి మండలంలోని గెడ్డపువలస గ్రామంలో రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయ, రూ.20లక్షలతో నిర్మించిన రైతుభరోసా కేంద్రం భవనాలను శనివారం ఆయన ప్రా రంభించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ నెలకొల్పిన గ్రామ సచివాలయ వ్యవస్థతో ప్రజలకు ప్రభుత్వ సేవలన్నీ గ్రామాల్లోనే అందుతున్నాయన్నారు. చెప్పారు. నాలుగున్నరేళ్ల వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో రూపాయి అవినీతికి తావులేకుండా గెడ్డపువలస సచివాలయ పరిధి ప్రజలకు సంక్షేమ పథకాల రూపంలో రూ.10 కోట్లు అందించామని గుర్తు చేశారు. పార్టీలకు అతీతంగా పథకాలు అందిస్తూ,అన్నివర్గాల ప్రజలకు న్యాయం చేశామని అన్నారు. అనంతరం 'ఆంధ్రాకుజగనే ఎందుకు కావాలి' కార్యక్రమంలో భాగంగా సచివాలయం వద్ద సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. అలాగే స్థానిక,మండల ప్రజాప్రతినిధులు,నాయకులతో కలిసి గ్రా మంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేశారు. వైఎ స్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కొణిశ కృష్ణం నాయుడు, ఎంపీపీ మీసాల విజయలక్ష్మి, జెడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు,వైస్ ఎంపీపీ గుడివాడ శ్రీరాములనాయుడు, పీఏసీఎస్‌ల అధ్యక్షులు లెంక శ్రీరాములు, యడ్ల అప్పారావు, ఎలకల అప్పలనాయుడు, మండల జేసీఎస్ ఇన్‌చార్జి పొన్నాడ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కొప్పలవెలమ కార్తీక వనమహోత్సవం

బొండపల్లి: స్థానిక జాతీయ రహదారికి సమీపంలో గజపతినగరం జోన్ కొప్పల వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కార్తీకవన మహోత్సవ నిర్వహించను న్నట్లు నిర్వాహక కమిటీ సభ్యులు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. గజపతి నగరం, బొండపల్లి, దత్తిరాజేరు,గంట్యాడ మండలాల కొప్పల వెలమ కుటుంబ సభ్యులు అంతా హాజరు కావాలని కోరారు. ఆటల పోటీలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

కళింగ కోమటి సంఘం ఆధ్వర్యంలో...

చీపురుపల్లి: పట్టణానికి చెందిన కళింగ కోమటి సామాజికవర్గం కార్తీక వనసమారాధన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించనున్నట్లు ఆ సంఘం ప్రతినిధులు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని శివరాం రోడ్‌లో ఆర్‌ఈసీఎస్ ప్రధాన కార్యాలయం ఎదురుగా ఉన్న తోటలో వనసమారాధన ఏర్పాటు చేశామని, పట్టణంలోని కళింగ కోమటి సామాజికవర్గం అంతా కుటుంబ సభ్యులతో కలిసి హాజరు కావాలని కోరారు.

సంక్షిప్తంగా...

ఆదిత్యుని కల్యాణం



ఆదిత్యుని కల్యాణోత్సవంలో భక్తులు

శృంగవరపుకోట: స్థానిక పుణ్యగిరి రోడ్డులోని సూర్యదేవాలయంలో శనివారం ఆదిత్యుని కల్యాణం వేడుకగా నిర్వహించారు. ఉదయం ఆదిత్యునికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం వేదపండితులు విన్నకోటభాస్కరశర్మ, సూరిబాబు,శంకరరావు నేతృత్వంలో ఉషాపద్మినీ చాయాసమేత సూర్యనారాయణస్వామి కల్యాణం చేశారు. ఆరాధ్యుల శ్రీనివాసరావు, కృష్ణశర్మ కల్యాణ కర్తలుగా వ్యవహరించారు. కల్యాణం తిలకించేందుకు భక్తులు, బ్రాహ్మణ సమాఖ్య సభ్యులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు.

బిందు సేద్యం పరికరాల పరిశీలన

జామి: మండం కేంద్రంలో రైతు రంభ సన్నిబాబు వ్యవసాయక్షేత్రంలో అమర్చిన డ్రిప్ ఇరిగేషన్ పరికరాలను ఏపీ ఎంఐపీ పీడీ పి.ఎన్.వి.లక్ష్మీనారాయణ శని వారం పరిశీలించారు. మండలంలో ఈ ఏడాది రూ.20 లక్షల డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్ల పరికరాలను 30 మంది రైతులకు అందించామని ఆయన చెప్పారు. బిందు సేద్యంతో తక్కువ నీటితో ఎక్కు వ విస్తీర్ణంలో పంటలను సాగు చేయవచ్చని, దిగుబడులు కూడా అధికంగా వస్తాయన్నారు.

హౌసింగ్ ఏఈఈకి బదిలీ

బొండపల్లి: స్థానిక గృహనిర్మాణ శాఖ ఏఈఈగా బి.వి.రమణమూర్తిరాజుకు బదిలీ అయింది. డీఈఈగా పదోన్నతి రావడంతో ఇక్కడ నుంచి చీపురుపల్లి సబ్ డివిజన్‌కు బదిలీ అయ్యారు.

పంచారామాలకు ప్రత్యేక బస్సు

శృంగవరపుకోట: స్థానిక ఆర్టీసీ డిపో నుంచి భద్రాచలం, పంచారామాల దర్శనానికి ఒక ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసి శనివారం పంపించామని డిపో మేనేజర్ కె.రమేష్ తెలిపారు. విహార యాత్రలకు అరకు, విశాఖ, ఉత్తరంధ్ర పర్యటనలకు, ప్రత్యేక బస్సు సర్వీసులు నడుపుతున్నామని చెప్పారు.

వరి పంటకోత ప్రయోగాలు

బొండపల్లి: మండలంలోని ముద్దూరు గ్రామంలో శనివారం నిర్వహించిన వరి పంటకోత ప్రయోగాలను జిల్లా వ్యవసాయ శాఖ జేడీఏ వి.టి.రామరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామం పరిధిలో ఈఏడాది వర్షపా తం తక్కువగా నమోదు కావడంతో దిగుబడి ఆశించిన స్థాయిలో లేదని చెప్పారు.దిగుబడి తగ్గిన కారణంగా పంటల బీమా వర్తించే విధంగా ఉన్నతాధికారులకు నివేదిక అందించనున్నట్లు తెలిపా రు. గజపతినగరం సబ్ డివిజన్ ఏడీఏ కె.మహారాజన్, ఏఓ పి.వి.మల్లికార్జునరావు, ఏఈఓ సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అంతర పంటల పరిశీలన

వేపాడ: కుమ్మపల్లి గ్రామంలో మామిడి తోటల్లో అంతరపంటలుగా సాగుచేస్తున్న 20 రకాల కూరగాయల పంటలను ఏపీ సీఎన్‌ఎఫ్ డీపీఎం ఆనందరావు శనివారం పరిశీలించారు. ఏటీఎం మోడల్‌లో ఏడాదంతా కూరగాయల సాగు చేయడం వల్ల ఏడాదంతా ఆదాయం పొందవచ్చన్నారు. ఆయన వెంట ఏపీ సీఎన్‌ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటి నుంచే ఆరోగ్యశ్రీ సేవలు

బొండపల్లి: ఇంటి నుంచే ఆరోగ్యశ్రీ సేవలను పొందేందుకు వీలుగా ప్రభుత్వం ప్రత్యేక యాప్ రూపొందించిందని ఎంపీపీ చల్లా చలంనాయుడు తెలిపారు. ఆరోగ్యశ్రీ సేవల యాప్‌ను ఏవిధంగా వినియోగించుకోవాలో తెలియజేస్తూ ముద్రించిన గోడ పత్రికలను మండలంలోని బి.రాజేరు గ్రామసచివాలయం వద్ద శనివారం ఆవిష్కరించారు. ఏఎన్‌ఎంలు,ఆశకార్యకర్తలు ప్రతీ ఇంటికీ వెళ్లి ప్రజల మొబైల్ ఫోన్లలో ఆరోగ్యశ్రీ యాప్‌ను డౌన్‌లోడ్ చేయడంతో పాటు ఆరోగ్య సురక్ష–2 విడతపై అవగాహన కల్పించాలని చెప్పారు. గ్రామసర్పంచ్ ఈదుబిల్లి కృష్ణ,దేవుపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి బి.సత్యవతి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమం కొనసాగాలంటే మళ్లీ జగనే రావాలి



దత్తిరాజేరు: టి భూర్జవలస సచివాలయం వద్ద పథకాల బోర్డును ఆవిష్క రిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

దత్తిరాజేరు: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అన్నివర్గాల ప్రజలకు పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయని, ఈ విధానం కొనసాగాలంటే 2024లోనూ మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డే ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందని జెడ్పీటీసీ రౌతు రాజేశ్వరి అన్నారు. టి.భూర్జవలసలో 'ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలి' కార్యక్రమం శనివారం సాయంత్రం నిర్వహించారు. గ్రామ సచివా లయం వద్ద పథకాలు బోర్డ్‌ను ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేశారు. జేసీఎస్ కన్వీనర్ ఫణీంద్రుడు, పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు మంత్రి అప్పల నాయుడు, వైస్ ఎంపీపీలు బమ్మిడి అప్పలనాయుడు, మిత్తిరెడ్డి రమేష్, పలుగ్రామాల సర్పంచ్ లు, ఎంపీటీసీలు, నాయకులుపాల్గొన్నారు.

తాండ్రంగిలో..

జామి: మండలంలో తాండ్రంగి గ్రామంలో 'ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలి' కార్యక్రమం శనివారం నిర్వహించారు. జెడ్పీటీసీ గొర్లె సరయు,వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గొర్లె రవికుమార్ ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధిని వివరించారు. స్థానిక ఎంపీటీసీ వేచలపు కృష్ణవేణి, నాయకులు కిలారి సూర్యారావు, పిన్నింటి రవికుమార్, బీల త్రిమూర్తులు పాల్గొన్నారు.

సీహెచ్‌సీలో ఉచిత భోజన పథకం



ఉచిత భోజన వసతి పథకాన్ని ప్రారంభిస్తున్న డీఎస్పీ చక్రవర్తి

చీపురుపల్లి: పట్టణంలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం(సీహెచ్‌సీ)లో చీపురుపల్లి సేవా కమిటీ ఆధ్వర్యంలో రోగుల సహాయకులకు ఏర్పాటు చేసిన నిరంతర ఉచితభోజన వసతి కార్యక్రమాన్ని డీఎస్పీ చక్రవర్తి శనివారం ప్రారంభించారు. తొలిరోజు 33 మందికి భోజనం పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చీపురుపల్లి సేవా కమిటీ ఆధ్వర్యంలో నిరంతర భోజనవసతి పథకం అమలు చేయడం అభినందనీయమన్నారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నాయక్, చీపురుపల్లి సేవాకమిటీ ప్రతినిధులు బి.వి. గోవిందరాజులు, వి.వి.నారాయణమూర్తి, పి.సుశీల, బి.గౌతమ్ నాయుడు, వి.మోహనరావు, జామి రమేష్, ఆర్. శ్రీనివాస పట్నాయక్, తంగుడు రామకృష్ణ, కృష్ణమూర్తి, జివి.రమణ, పతివాడ రమేష్, రవి పాల్గొన్నారు.

తప్పులు లేని ఓటరు జాబితానే లక్ష్యం



చీపురుపల్లి బాలుర ఉన్నత పాఠశాలలో ఓటరు నమోదును పర్యవేక్షిస్తున్న ఆర్డీఓ శాంతి



బొండపల్లిలో ఓటరు నమోదు కేంద్రాన్ని పరిశీలిస్తున్న గజపతినగరం నియోజకవర్గ ఈఆర్‌ఓ వెంకటేశ్వరరావు



ఎల్.కోట మండలంలోని రేగ పోలింగ్‌బూత్‌లో దరఖాస్తులను పరిశీలిస్తున్న తహసీల్దార్ కల్యాణచక్రవర్తి



కొత్తవలస మండలం దేశపాత్రునిపాలెం పోలింగ్‌బూత్ దరఖాస్తులు పరిశీలిస్తున్న తహసీల్దార్ శ్రీనివాసమిశ్రా



గజపతినగరం శిబిరంలో బీఎల్‌ఓలు



వేపాడ మండలం సోంపురంలో ఓటర్ల నమోదును పరిశీలిస్తున్న తహసీల్దార్ ప్రసన్నకుమార్

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు తప్పులు లేని ఓటరు జాబితా తయారీకి బీఎల్‌ఓలు కృషి చేయాలని చీపురుపల్లి ఆర్డీఓ బి.శాంతి, గజపతినగరం, ఎస్.కోట నియోజకవర్గాల ఈఆర్‌ఓలు డి.వెంకటేశ్వరరావు, సుదర్శనదొర పలువురు తహసీల్దార్‌లు సూచించారు. ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం సందర్భంగా చీపురుపల్లి, గుర్ల, బొండపల్లి, ఎల్.కోట, కొత్తవలస, వేపాడ, గజపతినగరం మండలాల్లోని పోలింగ్ కేంద్రాల్లో శనివారం శిబిరాలు నిర్వహించారు. ఈ శిబిరాలను ఈఆర్‌ఓలు, తహసీల్దార్‌లు సందర్శించారు. బీఎల్‌ఓలకు పలుసూచనలు చేశారు. ఓటు హక్కు నమోదు, తొలగింపు, ఓటు బదిలీకి ఎన్ని దరఖాస్తులు వచ్చాయో బీఎల్‌ఓలను అడిగి తెలుసుకున్నారు. ఆదివారం కూడా ప్రతీ పోలింగ్ కేంద్రంలో బీఎల్‌ఓలు తప్పనిసరిగా సాయంత్రం 5 గంటల వరకు ఉండి అర్హత ఉన్న ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయాలని సూచించారు.

– చీపురుపల్లి/గుర్ల/బొండపల్లి/ఎల్.కోట/కొత్తవలస/వేపాడ/గజపతినగరం

'ఆడుదాం- ఆంధ్ర'కు రిజిస్టర్ చేసుకోండి

వేపాడ: 'ఆడుదాం–ఆంధ్ర' క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు ఆసక్తి ఉన్న 15 ఏళ్లు దాటిన వారు తమ పేర్లు సచివాలయాల్లో కాని 1902కి ఫోన్‌చేసి కాని, సంబంధిత యాప్‌లో కాని రిజిస్టర్ చేసుకోవాలని ఎంపీడీఓ కూర్మనాథ్‌పట్నాయక్ సూ చించారు. శనివారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ కబ డ్డీ, క్రికెట్, వాలీబాల్, ఖోఖో, బాడ్మింటన్ పోటీలను సచివాలయాల స్థాయిలో ఈనెల 15 నుంచి నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈనెల 13 వరకు పేర్లు రిజిస్టర్ చేసుకోవచ్చని సూచించారు. 15 నుంచి 50 ఏళ్లలోపు పురుషులు, మహిళలు అర్హులని చెప్పారు.

'ఆడుదాం ఆంధ్రా' క్రీడా పరికరాల పంపిణీ



పీఈటీలు, సచివాలయ సిబ్బందికి క్రీడా పరికరాలు అందజేస్తున్న ఎంపీపీ ప్రమీల, జెడ్పీటీసీ అప్పలనాయుడు

గుర్ల: 'ఆడుదాం–ఆంధ్రా' టోర్నమెంట్ నిర్వహణకు అవసరమైన క్రీడా పరికరాలను మండలంలోని 24 సచివాలయాలకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీ పీ పొట్నూరు ప్రమీల, జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు, వైఎస్సార్‌సీపీ నాయకులు కె.వి.సూర్యనారాయణరాజు శనివారం పంపిణీ చేశారు. సచివాలయాల పరిధిలో మహిళలు, పురుషులకు నిర్వహించే క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ, ఖోఖో పోటీల్లో అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొనేలా చూడాలని సచివాలయ సిబ్బంది, హైస్కూళ్ల పీఈటీలకు సూచించారు. వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యవర్గ సభ్యులు పొట్నూరు సన్యాసినాయుడు, వైస్ ఎంపీపీ తోట తిరుపతి రావు, ఎంపీడీఓ కల్యాణి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు స్వామినాయుడు, ఈఓపీఆర్డీ గాయత్రి తదితరులు పాల్గొన్నారు.